మనం
కరీంనగర్
జగిత్యాల- రాజన్న సిరిసిల్ల- పెద్దపల్లి -మంచిర్యాల- కొమురంభీమ్
గురువారం | 3 | ఆగస్టు | 2023 | పేజీలు : 9

**పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు సిద్ధం**

కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్



2 లో

## భారీ వర్షాలు, పంట నష్టంపై

# అంచనాలు సిద్ధం చేయాలి

- అంటువ్యాధులు ప్రబలకుండా పటిష్ట చర్యలు చేపట్టాలి
- తాత్కాలిక మరమ్మతులకు నివేదికలు సమర్పించాలి

: మంత్రి గంగుల కమలాకర్




కరీంనగర్ బ్యూరో, ఆగస్టు 2 (మనం న్యూస్)ః జిల్లాలో ఇటీవల కురిసిన భారీ వర్షాలకు ధ్వంసమైన రోడ్లు, కాలువలు, చెరువులు, పంట నష్టాలపై పక్కాగా అంచనాలను సిద్దం చేయాలని రాష్ట్ర బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. బుధవారం కరీంనగర్ కలెక్టరేట్ ఆడిటోరియంలో భారీ వర్షాలు, వరద నష్టంపై ఎమ్మెల్యేలు, ప్రజా ప్రతినిధులు, జిల్లా అధికారులతో ఆయన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రంలో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదలతో నష్టపోయిన వాటి మరమ్మతులకు ప్రభుత్వం ఐదు వందల కోట్ల రూపాయలను విడుదల చేసిందని తెలిపారు. రాష్ట్రంలో గతంలో కురిసిన వర్షాల కంటే ఈసారి కురిసిన వర్షాపాతం తక్కువగా ఉన్నప్పటికి ఒకే ప్రాంతంలో కుండపోతగా భారీ నండి అతిభారీ వర్షాలు కురిసాయన్నారు. గురువారం నుండి మరో రెండు రోజులు కూడా వర్షాలు కురిసే అవకాశం ఉండడంతో అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయ పరుచుకొని జిల్లాలోని ప్రతినియోజక వర్గం వారిగా ఇరిగేషన్, ఆర్అండ్ బి, పంచాయతీరాజ్ రోడ్లకు ఏర్పడిన నష్టాలకు తాత్కాలిక మరమ్మత్తులు చేపట్టాలని, నష్టంపై అంచనాలను సిద్దం చేసి అసెంబ్లి సమావేశాలలోగా ప్రభుత్వానికి నివేదికను పంపించాలని సూచించారు. వరదలతో వ్యవసాయం చేయడానికి వీలు లేకుండా పంటపోలాల్లోకి ఇసుక వచ్చి చేరడంతో తీవ్రంగా పంట పొలాలకు నష్టం వాటిల్లిందని, పంటపోలాను తీరిగి వ్యవసాయానికి అనుకులంగా మార్చేలా పంటపోలాల్లోకి చేరిన ఇసుకను ఉపాదికూలీల ద్వారా తొలగించేలా ప్రభుత్వానికి అనుమతికి ప్రతిపాదనలు పంపించాలి డిఆర్డిఓ ను ఆదేశించారు. జిల్లా వ్యాప్తంగా 3945 ఎకరాల్లో వరి , 788 ఎకరాల్లో పత్తి , 31 ఎకరాలోమొక్కజొన్న , 6 ఎకరాల్లో కూరగాయల తోటలు నష్టపోయాయన్నారు. వర్షాల కారణంగా సీజనల్ వ్యాదులు, అంటువ్యాధులు ప్రబలకుండా వైద్యాధికారులు అప్రమత్తంగా వ్యవహంచి అవసరమైన మందులతో సిద్దంగా ఉండాలని సూచించారు. వర్షాలు, వరదలతో ఎక్కడా ఇబ్బందులు తలెతకుండా వెంటనే సహాయక చర్యలను ప్రారంబించి ప్రజలకు బరోసాను కలిగించాలని అన్నారు. ఇప్పటి వరకు మానేరు ప్రమాదస్థాయికి చేరుకోలేదని, మోయతుమ్మెద వాగు నుండి మానేరులోకి వస్తున్న లక్ష టీయంసీ వరదను దిగువకు విడుదల చేయడం జరుగుతుందని తెలిపారు. దెబ్బతిన్న ఇన్టెక్ వాల్స్, కల్వర్టులు, మత్తడులను పునరద్ధరించడానికి కావాలసిన నిధుల కొరకు అంచనాలు సిద్దం చేయాలని, పునరుద్దరణ పనులన వేగవంతం చేయాలని, వర్షాలు ఇంకా పడే అవకాశం ఉండడంతో పాడయిన రోడ్లను తాత్కాలికంగా మరమ్మతులు చేయాలని అన్నారు. జిల్లాలో ఇప్పటి వరకు అనుమతించిన ఇరిగేషన్, రోడ్లు మరియు ఇతర మిగతా 2లో..

**వరద నష్టానికి రూ.249 కోట్లు మంజూరు చేయాలి**

సిఎంకు చాడ వెంకటరెడ్డి లేఖ

2 లో



## ఆగస్టు 5 వరకు ఇంటింటా

# ఇన్నోవెటర్ ఆవిష్కరణలు పంపాలి

- 9100678543 నెంబర్ కు వాట్సప్ ద్వారా వివరాలు పంపాలి
- ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్

5 లో



# గోదావరి బ్రిడ్జిపై రక్షణ వలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలి

## ఏసిపిని కోరిన సిపిఐ నేత దినేష్



గోదావరిఖని,ఆగస్టు 2 (మనం న్యూస్): గోదావరి బ్రిడ్జిపై రక్షణ వలయం ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని సిపిఐ నేత మద్దెల దినేష్ ఏసిపి తుల శ్రీనివాస్ ను కోరారు. నూతనంగా పదవి బాధ్యతలు చేపట్టిన శ్రీనివాసరావును బుధవారం మ ర్యాదపూర్వకంగా కలిసి పూల మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం దినేష్ మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు వల్ల గోదావరిఖని సమీపంలో ఉన్న గోదావరి నది బ్రిడ్జి వద్ద నీరు అధికంగా చేరిందని తెలిపారు. పట్టణంలో వివిధ సమస్యలతో బాధపడుతున్న పలువురు గోదావరి బ్రిడ్జి నుండి నది లోకి దూకి ఆత్మ హత్యకు పాల్పడుతున్నారని ఏసిపి దృష్టికి తీసికెళ్ళారు. గోదావరి నదిపై పోలీస్ ఔట్ పోస్ట్ వద్ద పని చేస్తున్న పోలీసులు తమ ప్రాణాలను పణంగా పెట్టి ఆత్మ హత్యలకు పాల్పడుతున్న బాధితులను కాపాడుతున్నా రని తెలిపారు. అత్మ హత్యల నివారణకు, ప్రజల ప్రాణాలను కాపాడేందుకు గోదావరి బ్రిడ్జి చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు చేసేందుకు తగిన చర్యలు తీసుకోవాలని ఆయన ఏసిపి ని కోరారు. ఈ సందర్భంగా ఏసిపి సానుకూలంగా స్పందించి గోదావరి బ్రిడ్జి చుట్టూ రక్షణ వలయం ఏర్పాటు కు సంబంధిత అధికారులతో మాట్లాడి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నగర కార్యవర్గ సభ్యులు తొడుపునూరి రమేష్ కుమార్ పాల్గొన్నారు.

# వరద నష్టానికి రూ.249 కోట్లు మంజూరు చేయాలి

## సిఎంకు చాడ వెంకటరెడ్డి లేఖ



చిగురుమామిడి, ఆగస్టు 2 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా జరిగిన నష్టాన్ని పూడ్చడానికి రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే 249 కోట్ల రూపాయల నిధులను విడుదల చేయాలని సిపిఐ జాతీయ కార్యవర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే చాడ వెంకటరెడ్డి కోరారు. ఈ మేరకు ఆయన బుధవారం సి ఎం కెసిఆర్‌కు లేఖ రాసారు. వర్షాల కారణంగా చెరువులు, కాలువలకు గండ్లు పడి తీవ్ర నష్టం వాటిల్లిందని, వాటిని మరమ్మతులు చేయడంతో పాటు కల్వర్టులు, బ్రిడ్జిలు నిర్మించడానికి నిధులు మంజూరు చేయాల్సిన అవసరముందని అభిప్రాయం వ్యక్తం చేశారు. రేకొండ గ్రామ శివారులో నిర్మించిన వరద కాలువ కు ఇటీవల కురిసిన భారీ వర్షాలకు గండ్లుపడి పంట పొలాలకు తీవ్ర నష్టం కలిగిందని తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో కురుస్తున్న భారీ వర్షాల మూలంగా రేకొండ గ్రామ శివారులో ఉన్న వరద కాలువ కు గండ్లు పడి వరద నీరు ఉధృతంగా వచ్చి రైతుల పంటపొలాలకు నష్టం కలుగుతుందని, బావుల్లో మట్టి నిండిపోయి, పొలాల్లో ఇసుక మేటలు పెడుతున్నాయని తెలిపారు. గత సంవత్సరమే అంచనాలు వేయించి 249 కోట్లు మంజూరు చేయాలని ప్రభుత్వానికి ప్రతి పాదనలు పంపినట్లు, ముఖ్యమంత్రి స్పందించి పనులు పూర్తి చేయిస్తానని మాట ఇచ్చినా, ఇప్పటి వరకు పనులు పూర్తి చేయించలేదని పేర్కొన్నారు. దానికి సంబంధించిన 10812 ప్యాకేజీ 3/ ప్రాజెక్టు 4 /ఎ2 ఫైల్ ఆర్థిక శాఖ లో పెండింగులో ఉందని చాడ తెలిపారు. వారం రోజుల క్రితం కురిసిన భారీ వర్షాలకు రేకొండ శివారు ప్రాంతం వరదమయం అయిందని పిట్టల వెంకట్రాజయ్య అనే రైతుకు చెందిన వరి పొలంలో ఇసుక, మట్టి చేరి నష్టం జరిగిందని తెలిపారు. బొమ్మనపల్లి ఊర చెరువు మత్తడి నీటితోపాటు వరద కాలువ నీరు దిగువన ఉన్న దుద్దేనపల్లి గ్రామం వైపుకు వెళ్లాల్సిన నీరు రివర్స్ గా రేకొండ శివారుకు రావడంతో పంటలకు నష్టం జరుగుతుందని పేర్కొన్నారు. తక్షణమే ఇంజనీరింగ్ అధికారుల బృందాన్ని పంపి కాలువను పరిశీలించి గండ్లు పూడ్చాలని, కల్వర్టులు, బ్రిడ్జీలు నిర్మించి రైతులకు మేలు చేయాలని చాడ వెంకటరెడ్డి ముఖ్యమంత్రిని కోరారు.

# భారీ వర్షాలు, పంట నష్టంపై అంచనాలు సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి..

పనులపై సంబంధిత అధికారులు, గుత్తేదారులతో క్షేత్రస్థాయిలో సమీక్షించాల ని, పనుల్లో అలసత్వం వహించే కాంట్రాక్టర్లపై తగిన చర్యలు తీసుకోవాలని తెలిపార. జిల్లాలో ఎక్కడా మంచినీరు, విద్యుత్ సరఫరాల్లో అంతరాయం కలుగకుండా చూడాలని ఆదేశించారు. భారీ వర్షాలు కురిసిన జిల్లాలో ఎక్కడ విద్యుత్‌కు అంతరాయం కలుగకుండా కృషి చేసిన విద్యుత్ శాఖ అధికారులు, సిబ్బందికి మంత్రి అభినందనలు తెలిపారు. కలెక్టర్ డాక్టర్ బి. గోపి మాట్లాడుతూ వర్షాలు, వరదలతో జిల్లాలో శాశ్వత, పాక్షిక నష్టం వాటిల్లిందని, ఎర్పడిన నష్టాన్ని గుత్తేదారులు, ఆర్ ఆండ్ బి, పంచాయితిరాజ్ ఇతర శాఖల అధికారులతో సమీక్షించడం జరుగుతందని తెలియజేశారు. దెబ్బతిన్న కల్వర్ట్, కెనాల్ రీడిజైనింగ్ కొరకు పక్కాప్రతిపాదనలు సిద్ధం చేయడం జరుగుతుందని, పంట పొలాల్లోకి చేరిన ఇసుక మేటను తొలగించే విధంగా తగు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. నత్తనడకన పనులు సాగకుండా కాంట్రాక్టర్లు, అధికారులతో సమావేశం నిర్వహిస్తున్నట్లు, పనులజాప్యానికి కారణమైన బాద్యులపై కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ హుజురాబాద్ నియోజక వర్గంలో వర్షాలు, వరదలతో తీవ్రనష్టం వాటిల్లిందని, ఇటీవలే 4వేల ఎకరాలకు నీటిని అందించే కల్వల ప్రాజెక్టు కట్ట తెగిపోవడంతో తీవ్రంగా నష్టం జరిగిందని తెలిపారు. కొత్తపల్లి గన్ముకుల, గన్ముకుల నుండి మల్లన్నపేట, గంగారం – బోత్తపల్లి, వీణవంక – లక్ష్మక్కపేట తదితర గ్రామాల మధ్య వరదలతొ రాకపోకలు పూర్తగా నిలిచిపోవడం మాత్రమే కాకుండా రోడ్లు దెబ్బతిన్నాయన్నారు. హుజురాబాద్ మత్తడి ఎత్తు పెంచాలని, అసంపూర్తిగా ఉన్న డ్రైనేజి పనులు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని కోరారు. హుజురాబాద్ ఆసుపత్రిలో గైనకాలజిస్టుల కొరత ఉన్నందున మరో డాక్టర్ ను నియమించాలని, జమ్మికుంటకు చెందిన గైనకాలజిస్టు హుజురాబాద్ ఆసుపత్రిలో విధులు నిర్వహించడంతొ ప్రజలు ఇబ్బందుల ఎదుర్కోవాల్సి వస్తున్నందున డాక్టర్ ను తిరిగి జమ్మికుంటకు కేటాయించాలని, హుజురాబాద్ ఆసుపత్రిలోని ఐసియూని తెరిపించాలని తెలిపారు. చొప్పదండి ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ మాట్లాడుతూ, నారాయణపూర్ చేరువు రీఎస్టిమెట్ చేసి కట్టఎత్తు పెంచాలని, బారీ వరదలు చేరడంతో చెక్ డ్యాంలు కోట్టుకుపోకుండా శాశ్వత చర్యలు చేపట్టాలని తెలిపారు. మానకొండూర్ ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ మాట్లాడుతూ పంచాయితి రాజ్, ఆర్ ఆండ్ బి ల ద్వారా గతంలో టెండర్ పనులు పూర్తయిన పనులు సాగించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, వాటితొ పాటుగా ప్రస్తుతం చేపట్టనున్న పనులు కూడా పూర్తిచేయించాలని అధికారులను ఆదేశించారు.

నియోజక వర్గంలో విద్యూత్ సమస్యలు తలెత్తకుండా అధికారులు వెనువెంటనే చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వొడితల సతీష్ బాబు, రాష్ట్ర సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్ సర్దార్ రవీందర్ సింగ్, రాష్ట్ర పర్యాటక అభివృద్ధి సంస్థ చైర్మన్ గెల్లు శ్రీనివాస్ యాదవ్,సిపి సుబ్బారాయుడు, అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్ లోకల్ బాడీస్, నగర మేయర్ వై సునీల్ రావు,జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ పొన్నం అనిల్ గౌడ్, అదనపు కలెక్టర్ రెవెన్యూ లక్ష్మీ కిరణ్, కరీంనగర్ ఆర్డిఓ కే. మహేష్, మున్సిపల్ చైర్మన్లు, జిల్లా అధికారులు, ఎంపిడిఓ లు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు సిద్ధం

మంచిర్యాల, ఆగస్టు 2 (మనం న్యూస్): జిల్లాలో పోలింగ్ కేంద్రాలు హేతుబద్ధీకరణకు ప్రతిపాదనలు సిద్ధం చేసినట్లు కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బదావత్ సంతోష్ తెలిపారు. బుధవారం సమీకృత జిల్లా శాఖల కార్యాలయాల భవన సముదాయంలోని కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు బి. రాహుల్, మోతిలాల్, ట్రైనీ కలెక్టర్ పి.గౌతమితో కలిసి జిల్లా అధికారులు, గుర్తింపు పొందిన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో ఓటరు జాబితా సంక్షిప్త సవరణ కార్యక్రమం-2023, పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అంశాలపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సంతోష్ మాట్లాడుతూ నిష్పక్షపాతంగా, పారదర్శకంగా ఎలాంటి పొరపాట్లు లేని వంద శాతం స్పష్టమైన ఓటరు జాబితా రూపొందించాలని సూచించారు. ఈ ప్రక్రియలో రాజకీయ పార్టీల ప్రతినిధుల పాత్ర కీలకమైనదని, బూత్ స్థాయి అధికారుల సమన్వయంతో ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపా రు. ఎన్నికల ఓటరు నమోదు అధికారులు, నియోజకవర్గ స్థాయి అధికారులు, ఆయా మండలాల తహశిల్దార్లు ఓటరు నమోదు, మార్పులు, సవరణలు, తొలగింపుల కొరకు అందిన దరఖాస్తుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించా లని తెలిపారు. ఓటరు నమోదు, జాబితా సవరణలపై జిల్లా వ్యాప్తంగా ప్రజలందరికీ తెలిసే విధంగా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. టర్నోవర్ ఇంప్లిమెంటేషన్ ప్లాన్లో భాగంగా జిల్లాలో ఓటింగ్ పరిస్థితులను పరిశీలించి కార్యచరణ రూపొందించాలని, గత ఎన్నికల అనుభవాలను దృష్టిలో ఉంచుకొని ఎలాంటి పొరపాట్లు, అవకతవకలు లేకుండా స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలని తెలిపారు. ఈ నెల 21న ముసాయిదా జాబితా ప్రదర్శించాలని, ఈ నెల 21 నుండి సెప్టెంబర్ 19వ తేదీ వరకు జాబితాపై ఫిర్యాదులు, అభ్యంతరాలు స్వీకరించాలని తెలిపారు. ఆగస్టు 26, 27, సెప్టెంబర్ 2, 3 తేదీలలో ప్రత్యేక శిబిరాలు నిర్వహించడం జరుగుతుందని, ఈ శిబిరాలలో నూతన ఓటరు నమోదు, సవరణలు, మార్పులు, తొలగింపుల కొరకు దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని, జిల్లాలో వయసు అర్హత గల ట్రాన్స్ జెండర్లు, దివ్యాంగులు, 18 సంవత్సరాలు వయసు నిండిన ప్రతి ఒక్కరూ తమ ఓటు నమోదు చేసుకోవాలని, ఓటరు జాబితా సంబంధించిన 6, 7, 8 దరఖాస్తు ఫారములు బూత్ స్థాయి అధికారుల వద్ద తప్పనిసరిగా అందుబాటులో ఉండాలని తెలిపారు. ఆ దిశగా సంబంధిత శాఖల అధికారులు ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. అన్ని గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధు బూత్ స్థాయి ఏజెంట్లను ప్రతి పోలింగ్ కేంద్రానికి నియమించాలని, ఇందు కొరకు బి.ఎల్.ఎ. 2 ఏజెంట్ ఫారంను ఈ నెల 21వ తేదీ లోగా సంబంధిత ఓటరు నమోదు అధికారికి, సహాయ ఓటరు నమోదు అధికారికి అందించాలని తెలిపారు. జిల్లాలో ప్రస్తుతం 726 పోలింగ్ కేంద్రాలు ఉండగా పోలింగ్ కేంద్రాల హేతుబద్ధీకరణ అనంతరం 751 పోలింగ్ కేంద్రాల ఏర్పాటుకు ప్రతిపాదనలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలకు ఓటు వేసే విధానం తెలిసే విధంగా అవగాహన, శిక్షణ కొరకు జిల్లాలో 4 ఈ.వి.ఎం. అవగాహన కేంద్రాలను జిల్లాలోని సమీకృత కలెక్టరేట్ భవనంలో, చెన్నూర్ మండల తహశిల్దార్ కార్యాలయంలో, బెల్లంపల్లి తహశీల్దార్ కార్యాలయంలో, మంచిర్యాల తహశీల్దార్లో ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు. ఈ.వి.ఎం. సంచార అవగాహన కేంద్రం ద్వారా జిల్లాలోని 3 నియోజకవర్గాలలో ప్రజలకు అవగాహన కల్పించడం. జరుగుతుందని, సంచార అవగాహన కేంద్రంపై జూలై 22వ తేదీన గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల ప్రతినిధులకు కార్యచరణ అందించడం జరిగిందని, తదనుగుణంగా ప్రజలకు అవగాహన కల్పించడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చెన్నూర్ నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి సిడాం దత్తు, మంచిర్యాల రాజస్వ మండల అధికారి వి.రాములు, ఎన్నికల డి.టి. శ్రీనివాస్, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# కులసంఘాల్లో చైతన్యం తీసుకురావాలి

## ఎమ్మెల్యే ఆత్రం సక్కు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్): కుల సంఘాల్లో చైత న్యం తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే ఆత్రం సక్కు అన్నారు. ఈనెల 6న జిల్లా కేంద్రంలోని వడ్డేపల్లి గార్డెన్ లో నిర్వహించనున్న పద్మశాలి సంఘం జిల్లా కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవ ఆహ్వాన పత్రికను పద్మశాలీ సంఘం నాయకులు ఎమ్మెల్యేకు బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా కరపత్రాలను విడుదల చేశారు. అనంతరం సక్కు మాట్లాడుతూ సంఘం అంటే అందరిని సంఘటితం చేయడంతో పాటు కులకట్టుబాట్లను భావితరాలకు తెలిసేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. వాంకిడి ప్రాంతం లో పుట్టిన కొండ లక్ష్మణ్ బాపు తెలంగాణ ప్రాంత ప్రజల ఆకాంక్ష కోసం పోరాటం చేసిన మహానీయుడి వర్గం చాల గొప్పదన్నారు. అనంతరం డీసీసీ అధ్యక్షుడు కొక్కిరాల విశ్వప్రసాద్ రావుకు సంఘం నాయకులు ఆహ్వాన పత్రికను అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకుడు గుండా శంకర్, ఉమ్మడి జిల్లా మహిళా సంఘం మాజీ అధ్యక్షురాలు ఇరుకుల్లా మంగ,



మండల అధ్యక్ష, కార్యదర్శులు కోమటిపల్లి లింగయ్య, అల్లే శ్రీకాంత్, పట్టణ ప్రధానకార్యదర్శి బొద్దున చందు, యువజన సంఘం అధ్యక్షుడు జంజిరాల సంజీవ్, మహిళా సంఘం అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రంపల్లి విజయ, చెన్నూరి సునీత నాయకులు అనుమాండ్ల శ్రీకాంత్, చిప్ప సురేష్, శైలేందర్, పోన్న తిరుపతి. వనం మధుకర్, తేలి మోహన్, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలతో బొగ్గురవాణా కుంటుపడకుండా చూడాలి




## సింగరేణి సి అండ్ ఎండి శ్రీధర్

మంచిర్యాల, ఆగస్టు 2 (మనం న్యూస్)ః వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి నిలిచి పోకుండా ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని, తెలంగాణ ఇతర రాష్ట్రాల్లోని థర్మల్ విద్యుత్ కేంద్రాలకు బొగ్గు సరఫరాలో ఎటువంటి ఆటంకం లేకుండా ఏరియాల వారీగా పటిష్టమైన చర్యలు తీసుకోవాలని సింగరేణి సంస్థ చైర్మన్ ఎండి ఎన్.శ్రీధర్ ఆదేశించారు. హైదరాబాద్ సింగరేణి భవన్ నుంచి ఆయన సంస్థ డైరెక్టర్లు, అడ్వైజర్లు, అన్ని ఏరియాల జనరల్ మేనేజర్లతో బుధవారం బొగ్గు ఉత్పత్తి, రవాణాపై ప్రత్యేక సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారీ వర్షాల వల్ల బొగ్గు ఉత్పత్తి కుంటుపడకుండా ఏరియాల్లో తీసుకున్న జాగ్రత్తలను ఆయన సమీక్షించారు. ఓపెన్ కాస్ట్ గనుల్లో నిలిచిన నీటిని తోడి బయటకు పంపించడానికి ఇంకా అవసరమైతే మరిన్ని పంపులను ముందస్తుగానే ఏర్పాటు చేసుకోవాలని, వర్షం వెలిసిన కొద్ది గంటల్లోనే తిరిగి ఉత్పత్తి ప్రారంభించడానికి సంసిద్ధమై ఉండాలని సూచించారు. ఆగస్టు నెలలో రోజుకు కనీసం 1.90 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి, 1.95 లక్షల టన్నుల బొగ్గు రవాణా జరపాలని, రోజుకు కనీసం 14 లక్షల క్యూబిక్ మీటర్ల ఓవర్ బర్డెన్ తొలగించాలని, అందుకు ప్రణాళికబద్ధంగా తగు చర్యలు చేపట్టాలని ఏరియాల జీఎంలను ఆదేశించారు. వర్షాల తీవ్రతలో కూడా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో విద్యుత్ ఉత్పత్తి నిరాటంకంగా సాగేందుకు సింగరేణి నుంచి బొగ్గు సరఫరా చేయటం కోసం కనీసం ఒక శాతం బొగ్గు అనగా ఐదు లక్షల టన్నుల బొగ్గును స్టాక్ గా ఉంచుకోవాలని ఆదేశించారు. ఏరియాల వారీగా అవసరమై ఉన్న కొత్త యంత్రాలను తక్షణమే సమకూర్చాలని, ఉత్పత్తికి సంబంధించిన అన్ని సమస్యలని తక్షణమే పరిష్కరించాలని ఆయన డైరెక్టర్ లకు సూచించారు. అన్ని ఏరియాలోని ఓపెన్ కాస్ట్ గనులకు సంబంధించి ఓవర్ బర్డెన్ తొలగింపు కాంట్రాక్టులను ఇప్పటికే ఖరారు చేసి ఉంచామని, ఆయా కాంట్రాక్టర్లతో నిర్దేశిత లక్ష్యాలు మేర ఓవర్ బర్డెన్ తొలగింపుకు ఏరియాల జీఎం లు ప్రత్యేక చొరవ చూపాలన్నారు. ఓవర్ బర్డెన్ లక్ష్యాల సాధనలో విఫలమవుతున్న వారిపై తగు చర్యలు తీసుకోవాలని కూడా ఆయన ఆదేశాలు జారీ చేశారు. అడ్రియాల లాంగ్ వాల్ భూగర్భ గనిలో తరచూ సమస్యలు ఉత్పన్నమవు తున్న నేపథ్యంలో శాశ్వత పరిష్కారం దిశగా పటిష్టమైన కార్యాచరణ రూపొందించాలని ఆయన ఆదేశాలు జారీ చేశారు. వర్షాలు తగ్గుముఖం పట్టిన వెంటనే నిర్దేశిత రోజువారి బొగ్గు ఉత్పత్తి, బొగ్గు రవాణా లక్ష్యాలు సాధించాలని, ఈ ఆర్థిక సంవత్సరం చివరి కల్లా కనీసం 720 లక్షల టన్నుల ఉత్పత్తి లక్ష్యాన్ని దాటాలని పిలుపునిచ్చారు. కొత్త గనులను కూడా సకాలంలో ప్రారంభించేందుకు ప్రత్యేక చొరవ చూపాలని ఆయన ఏరియా జీయం లను కోరారు.

# ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం

## ఆరవ వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్



జమ్మికుంట,ఆగస్టు2( మనం న్యూస్): జమ్మికుంట మున్సిపల్ పరిధిలోని ఆరవ వార్డులో హౌసింగ్ బోర్డ్ కాలనీలోని కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో బుధవారం ఉచిత వైద్య ఆరోగ్య శిబిరం నిర్వహించారు. సందర్భంగా 6వ వార్డ్ కౌన్సిలర్ శ్రీపతి నరేష్ గౌడ్ మాట్లాడుతూ ఇటీవల కురిసిన భారీ వర్షాలకు హౌసింగ్ బోర్డ్ కాలనీ లోని ఇండ్లలోకి వరద నీరు చేరడంతో కాలనీవాసులు పలు ఆరోగ్య సమస్యల బారిన పడగా వైద్య పరీక్షల నిమిత్తం వైద్య ఆరోగ్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. కాలనీవాసులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ శ్రీపతి నరేష్ డాక్టర్ మహోన్నత ఏఎన్ఎంలు బి రత్నకుమారి డి రజిత ఆశా వర్కర్లు శ్రీలత రహిమ నిర్మల వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# అంబరాన్నంటిన ఆర్టీసీ కార్మికుల సంబరాలు

## స్వీట్లు పంపిణీ చేసిన ఆర్టీసి చైర్మన్ గోవర్ధన్



నిజామాబాద్ రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వంలో టిఎస్ఆర్టిసి సంస్థను విలీనం చేయడాన్ని హర్షిస్తూ నిజామాబాద్ జిల్లా క్యాంపు కార్యాలయంలో బుధవారం ఆర్టీసి కార్మికులు ఘనంగా సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా టిఎస్ఆర్టిసి చైర్మన్, శాసనసభ్యులు బాజిరెడ్డి గోవర్ధన్ మాట్లాడుతూ ఆర్టీసీని ప్రభుత్వంలోకి తీసుకురావడం ఉద్యోగులకు కెసిఆర్ అందించిన పెద్ద కానుక అన్నారు. ఊహించని విధంగా ఉద్యోగుల చిరకాల వాంఛ తీర్చిన కెసిఆర్‌కు ధన్యవాదాలు తెలిపారు. అనంతరం ఆర్టీసి ఉద్యోగులందరికీ శుభాకాంక్షలు తెలిపి స్వీట్లు పంపిణీ చేశారు. ఎన్నో ఏళ్లుగా నిబద్ధతతో పనిచేస్తోన్న సిబ్బంది శ్రమను గుర్తించి వారిని ప్రభుత్వంలో విలీనం చేయాలని నిర్ణయం తీసుకున్న రాష్ట్ర ప్రభుత్వానికి టీఎస్ఆర్టీసీ కుటుంబం తరపున కతజ్ఞతలు తెలియజేశారు. ముఖ్యమంత్రి కేసీఆర్ నిర్ణయంతో సిబ్బంది రెట్టింపు ఉత్సాహంతో పనిచేసి ప్రజా రవాణా వ్యవస్థను తెలంగాణలో మరింతగా ప్రజలకు చేరువ చేస్తారని ఆశిస్తున్నట్లు తెలిపారు. పెండింగ్ లో ఉన్న డీఏలు ముఖ్యమంత్రి విడతలవారీగా చెల్లించడం జరిగిందని చెప్పారు. కేంద్ర ప్రభుత్వం ఓ వైపు కార్పొరేషన్లను అమ్ముకుంటూ ఉద్యోగులను నడిబజార్లో పడేస్తుంటే, కేసీఆర్ మాత్రం ఉద్యోగుల సంక్షేమానికి కట్టుబడి ఉన్నారనడానికి ఇదే తాజా నిదర్శనమన్నారు. కార్పొరేషన్ను ప్రభుత్వంలో చేర్చుకోవడం చిన్న విషయమేమీ కాదని, ఈ నిర్ణయం దేశానికే ఆదర్శమని కొనియాడారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లో ఈ బిల్లు పాస్ చేసి ఉద్యోగుల చిరకాల వాంఛ నెరవేర్చుతామని, వారి ఉద్యమ స్పూర్తికి కానుకగా దీన్ని అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్పల్లి జడ్పిటిసి సభ్యులు బాజిరెడ్డి జగన్మోహన్, టిఎస్ ఆర్టిసి ఆర్ఎం జానీరెడ్డి, డిప్యూటీ ఆర్ఎంలు సరస్వతి, శంకర్, ఒకటో డిపో డిఎం ఆనంద్, రెండవ డిపో డిఎం వెంకటేష్, బోధన్ డి ఎం శ్రీనివాస్, బాన్సువాడ డి ఎం సదాశివ్, ఆర్మూర్ డి ఎం శ్రీనివాస్, కామరెడ్డి డి ఎం మల్లేష్, పిఓ పద్మజ, అంజన్న, నరేష్ చందర్ టీఎంయూ ఆర్టీసీ శ్రీనివాస్ వివిధ విభాగాల ఉద్యోగులు పాల్గొన్నారు.



# ఆసిఫాబాద్ పోలీస్ స్టేషన్‌ను తనిఖీ చేసిన ఎస్పీ సురేష్ కుమార్

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్)ః ఆసిఫాబాద్ పట్టణ పోలీస్ స్టేషన్‌ను బుధవారం ఎస్పీకె. సురేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్ సిబ్బంది నిర్వహిస్తున్న విధుల గురించి ఎస్ఐలను అడిగి తెలుసుకున్నారు. పోలీస్ స్టేషన్‌లో కేసులకు సంబంధించిన ఫైళ్లను, పోలీస్ స్టేషన్ కు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. తదుపరి సిబ్బందికి పలు సూచన లు చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పోలీస్ స్టేషన్ కు వచ్చే ఫిర్యాదిదారులతో మర్యాదపూర్వకంగా ఉంటూ వారి సమస్యలను ఓపికతో విని పరిష్కరించాలని, ప్రజలకు మంచి సేవలు అందించేందుకు కృషి చేయాలని సూచించారు. ప్రజల మధ్యే ఉంటూ పోలీసు స్టేషన్ లో పని చేస్తున్న పోలీసుల పాత్రే కీలకంగా ఉంటుందని తెలిపారు. పోలీసు స్టేషన్ పరిధిలోని ప్రతి గ్రామం గురించి అవగాహన కలిగి ఉండాలని, ప్రజలతో మమేకమై, ప్రజలకు మరింత చేరువ కావాలని తెలిపారు. నేర దర్యాప్తులో సాంకేతిక పరిజ్ఞానాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ పరిధిలో గస్తీ వాహనాలను నిరంతరం గస్తీలో తిప్పాలని, బీట్లు, పెట్రోలింగ్ సక్రమంగా నిర్వహించాలని అన్నారు. స్టేషన్ రికార్డులను, పరిసరాలను, శుభ్రంగా ఉంచాలని తెలిపారు. పోలీస్ స్టేషన్ సిబ్బంది యొక్క విధి విధానాల గురించి సూచించే 5 ఎస్ విధానాన్ని పోలీస్ స్టేషన్ లో అమలు చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆసిఫాబాద్ సిఐ సురేష్, ఎస్ఐలు ప్రవీణ్, మహేందర్ , రాజేశ్వర్, సిబ్బంది పాల్గొన్నారు.


# రోడ్డు ప్రమాదంలో యువరైతు దుర్మరణం



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్)ః హుజురాబాద్ మండలం రంగాపూర్ గ్రామ శివారులో జూపాక క్రాస్ రోడ్ వద్ద బుధవారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో మండలంలోని రాజ పల్లి గ్రామానికి చెందిన యువ రైతు గండ్ర కిరణ్ రెడ్డి దుర్మరణం చెందారు. ద్విచక్ర వాహనం అదుపుతప్పి డివైడర్ కు ఢీ కొట్టి కింద పడడంతో తలకు తీవ్ర గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. మండలంలోని రాజపల్లి గ్రామానికి చెందిన కిరణ్ రెడ్డి తనకున్న వ్యవసాయ పొలం పనులు చూసుకుంటూ, పశువుల బేరం చేస్తూ భార్య ఇద్దరు కుమారులను పోషించుకునేవాడు. వ్యవసాయ పనుల నిమిత్తం ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా జూపాక క్రాస్ రోడ్ వద్ద బండి అదుపుతప్పడంతో ఈ ఘటన జరిగింది. సంఘటన స్థలాన్ని బ్లూ కోల్ట్స్ పోలీసులు సందర్శించి వివరాల నమోదు చేసుకొని మృతదేహాన్ని హుజురాబాద్ ఏరియా ఆసుపత్రి మార్చురికి తరలించారు.

# ఇంచార్జి తహసిల్దారుగా శ్రావణి

మల్లాపూర్, ఆగస్టు 2 (మనం న్యూస్)ః మల్లాపూర్ ఇంచార్జి తహసిల్దారుగా శ్రావణిని నియమిస్తూ బుధవారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. ఇప్పటి వరకు ఇక్కడ తహసీల్దార్‌గా విధులు నిర్వహించిన తోట రవీందర్ ములుగు జిల్లాకు బదిలీ కాగా, ప్రస్తుతం డిప్యూటీ తహసిల్దార్ గా పనిచేస్తున్న శ్రావణికి ప్రభుత్వం ఇంచార్జి బాధ్యతలు అప్పగించింది.



# బస్సు యాత్రను జయప్రదం చేయాలి

### టిడిపి కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ అధ్యక్షులు శ్రీనివాస్‌రెడ్డి



కరీంనగర్, ఆగస్టు 2 (మనం న్యూస్): బడుగు, బలహీన వర్గాల రాజ్యాధికారం దిశగా సంక్షేమ పాలన కోసం, తెలంగాణ అభివృద్ధి కోసం తెలుగుదేశం పార్టీ రాష్ట్ర అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టనున్న బస్సు యాత్రను జయప్రదం చేయాలని కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ టిడిపి అధ్యక్షులు వంచ శ్రీనివాస్ రెడ్డి, రాష్ట్ర అధికార ప్రతినిధి దామెర సత్యం, కరీంనగర్ అసెంబ్లీ నియోజకవర్గ ఇంచార్జి గంగాధర కనకయ్య పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. బుధవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ పార్టీని గ్రామ, గ్రామాన బలోపేతం చేసి పూర్వ వైభవం తెచ్చేందుకు జ్ఞానేశ్వర్ ముదిరాజ్ ప్రణాళికాబద్ధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఆయన నాయకత్వంలో తెలంగాణలో తెలుగుదేశం పార్టీ బలపడిందని, పూర్వ వైభవం వచ్చే దిశగా ఎన్నికల బరిలో తెలుగుదేశం పార్టీ 119 సీట్లలో పోటీ చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారన్నారు. గ్రామ, పట్టణ, మండల, నియోజకవర్గాలతో పాటు అనుబంధ సంఘాలను పూర్తి చేసి ఎన్నికలకు సిద్ధం కావాలని పార్టీ శ్రేణులకు విజ్ఞప్తి చేశారు. తర్వాత పార్లమెంట్ స్థాయిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో సమీక్ష సమావేశం ఏర్పాటు చేయనున్నట్లు, అసెంబ్లీ సమావేశాలకు రాష్ట్ర నాయకులు హాజరయి కార్యకర్తలకు దిశా, నిర్దేశం, ఎజెండా రూపొందించి ఎన్నికలలో గెలుపు లక్ష్యంగా మార్గదర్శకత్వం చేయనున్నారన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం పట్ల అన్ని వర్గాల ప్రజలు పూర్తి వ్యతిరేకతతో ఉన్నారన్నారు. తెలుగుదేశం పార్టీ హయాంలో జరిగిన అభివృద్ధి, సంక్షేమ ఫలాలు అన్ని వర్గాల ప్రజలకు అందాయని మళ్లీ టిడిపి అధికారంలోకి వస్తే బడుగు, బలహీన,మైనార్టీ వర్గాలకు న్యాయం జరుగుతుందని తెలంగాణ ప్రజలు కోరుకుంటున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో ఓటుతో ప్రభుత్వానికి బుద్ధి చెప్పి బిఆర్ఎస్ ప్రభుత్వాని గద్దె దించే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. కష్టకాలంలో పార్టీకి వెన్నుదన్నుగా నిలిచిన కార్యకర్తలను గుర్తించి అధిష్టానం సముచిత స్థానం కల్పిస్తుందని అన్నారు. కార్యకర్తలు ఎవరు అధైర్య పడకూడదని, కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ నాయకత్వంలో కార్యకర్తలకు మంచి భవిష్యత్తు ఉంటుందన్నారు. రాష్ట్రంలో ఇటీవల కురిసిన వర్షాల వలన జనజీవనం స్తంభించి, రాష్ట్రం అతలాకుతలమైనా పర్యటించి పరామర్శించని ముఖ్యమంత్రి, మహారాష్ట్రలో ఏదో వెలగబెడదామని పర్యటించడం సిగ్గుచేటని వ్యాఖ్యానించారు. వరద బాధితుల సహాయార్థం ప్రభుత్వం కంటే ముందుగా తెలంగాణ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కాసాని జ్ఞానేశ్వర్ ముదిరాజ్ స్పందించి బాధితులకు నిత్యావసర వస్తువులు, దుప్పట్లు అందే విధంగా సంఘటన స్థలాలకు తెలుగుదేశం పార్టీ బృందాలను పంపించడం జరిగిందన్నారు. ప్రభుత్వంలో ఆర్టీసీ విలీనం కేసీఆర్ కుట్ర అని, గతంలో ఆర్టీసీ ఉద్యోగులపై తీవ్రస్థాయిలో విమర్శించి ఇప్పుడు విలీనం పేరుతో ప్రేమ ఒలకపోస్తున్నారని తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. ఆర్టీసీ ఆస్తులు 50 వేల కోట్లు ఉన్నందున వాటిని కొల్ల కొట్టాలని దుర్మార్గపు ఆలోచనలతో మరోసారి ఆర్టిసి ఉద్యోగులను వంచించడానికి కెసిఆర్ పథక రచన చేస్తున్నారని ఆరోపించారు.



## హోమ్ గార్డులను పర్మినెంట్ ఉద్యోగులుగా గుర్తించాలని మంత్రికి వినతి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 2 (మనం న్యూస్): రాష్ట్ర వ్యాప్తంగా విధులు నిర్వహిస్తోన్న హోంగార్డులను పర్మినెంట్ ఉద్యోగులుగా చేయాలని కోరుతూ బిసి సంక్షేమం, పౌరసరఫరాల శాఖ మంత్రి గంగుల కమలాకర్‌కు కరీంనగర్ కమిషనరేట్‌లో విధులు నిర్వహిస్తోన్న హోంగార్డులు వినతి పత్రం అందించారు. బుధవారం మంత్రి మీ సేవా కార్యాలయంలో గంగులను కలిసిన హోంగార్డులు ముఖ్యమంత్రి కెసిఆర్ దృష్టికి తీసుకెళ్లి తమ సమస్యను పరిష్కరించాలని కోరారు. విధి నిర్వహణలో కానిస్టేబుళ్లతో సమానంగా ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తున్నామని, తమకు కూడా ప్రభుత్వం నుండి లభించే జీవిత బీమా, ఆరోగ్య భద్రత, ఉద్యోగ భద్రత, రిటైర్మెంట్ బెనిఫిట్స్ లాంటి సదుపాయాలు హోంగార్డుకు లేకపోవడంతో పదవి విరమణ తర్వాత ఆర్థికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని వినతిపత్రంలో వెల్లడించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సిఎం కెసిఆర్ చాలా సందర్భాల్లో హోంగార్డులను కానిస్టేబుల్ గా చేస్తామని హామీ ఇచ్చారని పేర్కొన్నారు. కెసిఆర్ ప్రతి విషయాన్ని మానవీయకోణంలో ఆలోచిస్తారని, హోంగార్డు సేవలను గుర్తించి త్వరలో వారికి కూడా గుడ్ న్యూస్ చెప్తారని మంత్రి ఆశాభావం వ్యక్తం చేశారు.

## తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి గాయాలు



ముత్తారం,ఆగస్టు 02 మనం న్యూస్ : తాటి చెట్టు పై నుండి పడి గీత కార్మికుడికి తీవ్ర గాయాలైన సంఘటన బుధవారం ముత్తారం మండలంలోని అడివిశ్రీరాంపూర్ గ్రామంలో చోటుచేసుకుంది. గ్రామస్థులు,సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం గ్రామానికి చెందిన గాజర్ల కొమురయ్య గౌడ్ బుధవారం సాయంత్రం అడివిశ్రీరాంపూర్ గ్రామంలో తాటి చెట్టు ఎక్కి కల్లు గీస్తుండగా ప్రమాదశాత్తు కాలు జారి కింద పడిపోయాడు.దీంతో ఆయన తీవ్ర గాయాలు పాలయ్యాడు.

# నాయకుల అక్రమ అరెస్టును నిరసిస్తూ ఎస్ఎఫ్ఐ నిరసన




సిరిసిల్ల అర్బన్, ఆగస్టు 2 (మనం న్యూస్): జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలని కోరుతూ ఛలో రాజ్‌భవన్ కార్యక్రమాన్ని నిర్వహిస్తోన్న ఎస్ఎఫ్ఐ నాయకులను అక్రమ అరెస్టులు చేశారని పేర్కొంటూ ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లారపు ప్రశాంత్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన నూతన జాతీయ విద్యా విధానం ద్వారా విద్యార్థులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. తక్షణమే నూతన జాతీయ విద్యా విధానం వెనక్కు తీసుకొని ఈ దేశ విద్యారంగాన్ని కాపాడాలని, ఫెడరల్ వ్యవస్థలో గవర్నర్ల జోక్యాన్ని తగ్గించాలని, తెలంగాణ రాష్ట్ర విద్యా రంగానికి ఇచ్చిన విభజన హామీలను కేంద్రం అమలు చేయాలని, రాష్ట్ర విద్యార్థులకు పెండింగ్ ఫెలోషిప్ విడుదల చేయాలి, తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ లో నూతన జాతీయ విద్యా విధానానికి వ్యతిరేకంగా తీర్మానం చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు కుర్ర రాకేష్, జిల్లా నాయకులు సాయిచరణ్, ఆదిత్య, శశి, మధు, వేణు, ప్రవీణ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్జీ-3 జీఎం



రామగిరి,ఆగస్టు 02 మనం న్యూస్ : ఇటీవల నూతనంగా పెద్దపల్లి జిల్లా అదనపు కలెక్టర్‌గా పదవీ బాధ్యతలను చేటప్టిన జీ వి శ్యామ్ ప్రసాద్‌లాల్‌ని ఆర్జీ-3 ఏరియా జీఎం ఎన్.సుధాకర్‌రావు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పుష్పగుచ్ఛాన్ని అందజేసి పరిచయం చేసుకున్నారు. ఆర్జీ-3 ఏరియాలో గనుల విస్తరణ కోసం రెవెన్యూ పరంగా ఉన్న పనులకు వారి సహాయ,సహకారాలను అందించాలని జిఎం కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ ఎస్టేట్స్ అధికారి కె.ఐలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# అర్హులందరికీ దళిత బంధు మంజూరు చేయాలి

### బిజెపి ఎస్సీ మోర్చా పట్టణ అధ్యక్షులు సారయ్య



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్): రాష్ట్ర ప్రభుత్వం పైలెట్ ప్రాజెక్టు కింద హుజురాబాద్‌లో ప్రారంభించిన దళిత బంధు పథకాన్ని అర్హులందరికీ అందించాలని పట్టణ బిజెపి ఎస్సీ మోర్చా అధ్యక్షులు బోరగాల సారయ్య డిమాండ్ చేశారు. బుధవారం అర్హులైన ప్రతి దళిత కుటుంబానికి ఎలాంటి ఆంక్షలు లేకుండా దళితబంధు మొదటి, రెండవ విడతలు మంజూరు చేయాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్, ఎంపిడివో లకు వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి తూర్పాటి రాజు, హుజురాబాద్ మండల అధ్యక్షులు రాముల కుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు తూముల శ్రీనివాస్, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షులు రావుల వేణు, రంగాపూర్ సర్పంచ్ బింగి కరుణాకర్, కౌన్సిలర్ పైళ్ల వెంకటరెడ్డి, బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పల్లెని దేవేందర్ రావు, ఉపాధ్యక్షులు అంకటి వాసు, తిప్పపతిని రాజు, సీనియర్ నాయకులు గంగిశెట్టి ప్రభాకర్, నాంపల్లి సుమన్, పట్టణ ట్రెజరర్ శశిధర్, ఎస్సి మోర్చా ప్రధాన కార్యదర్శి గడ్డం సమ్మయ్య, ఓబీసీ మోర్చా పట్టణ అధ్యక్షులు గంట సంపత్, మహిళా మోర్చా అధ్యక్షురాలు వోడ్నాల చంద్రిక, బిజెపి నాయకులు కొలిపాక వెంకటేష్, భాస్కర్ యాదవ్, కొడిమ్యాల పవన్, బాబర్, కుసుమ సమ్మయ్య, సారంగపాణి, నాగరాజు, సువర్ణ, దేవేంద్ర, రమాదేవి, రాజేష్ ఖన్నా, పిట్టల విజయ్,,రాజేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ పర్యటన

ఎలిగేడు,ఆగస్టు 02 మనం న్యూస్ : ఎలిగేడు మండలంలోని ఎలిగేడు గ్రామపంచాయతీని సందర్శించారు. నర్సరీలో మొక్కలను పర్యవేక్షించడం ఎంపీడీవో ఆఫీస్ వద్ద మొక్కను నాటారు. ప్రాథమిక ఆరోగ్య



కేంద్రాన్ని సందర్శించి క్లీనింగ్,పారిశుద్ధ్యం గురించి అడిగి తెలుసుకోవడం జరిగింది దాని పరిసరాలలో ప్లాంటేషన్ చేయాలని చెప్పడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా పంచాయతీ అధికారి చంద్రమౌళి,జిల్లా ఫారెస్ట్ అధికారి శివయ్య, ఎంపీడీవో,ఎంపీవో,ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్, గ్రామ సర్పంచ్,ఉపసర్పంచ్,ఎపివో,టిఎ,పంచాయతీ కార్యదర్శి,గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు. ఎలిగేడు మండలంలోని నర్సాపూర్, శివపల్లి, లోకపేట గ్రామపంచాయతీలను జిల్లా పంచాయతీ అధికారి,జిల్లా ఫారెస్ట్ అధికారి పర్యటించారు. పంచాయతీల నర్సరీలు,పల్లె ప్రకృతి వనాలు, స్మశాన వాటికలు,ప్లాంటేషన్,పారిశుద్ధ్యం,పనులను సంబంధించినవి పర్యవేక్షించి సలహాలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో, ఎంపీవో ఫారెస్ట్ సెక్షన్ ఆఫీసర్,ఎపివో,టిఎ,ఆయా గ్రామాల సర్పంచులు,పంచాయతీ కార్యద ర్శులు,ఎఫ్ఎ,గ్రామస్థాయి సిబ్బంది పాల్గొన్నారు.

## ఎస్ ఓ టు జి ఎంకు వినతిపత్రం అందజేసిన డి గ్రేడ్ వెల్డర్

**ఈ పీ వెల్డర్ గ్రేడ్ నోటిఫికేషన్ కోసం అభ్యర్థన**



రామగిరి,ఆగస్టు 02 మనం న్యూస్ : సింగరేణి వ్యాప్తంగా డి గ్రేడ్‌లో పనిచేస్తున్న వెల్డర్స్,ఎలక్ట్రీషన్,ఫిట్టర్‌లు ఈ పీ గ్రేడులుగా ప్రమోషన్ పొందేలా వెంటనే నోటిఫికేషన్ విడుదల చేయాలని మంగళవారం ఆర్జీ–3 ఏరియాలోని ఏ ఎల్ పి గని ఎస్ ఓటు జిఎం డి బైద్య కి వినతి పత్రం అందజేసిన ఏ ఎల్ పి డి గ్రేడ్ కార్మికులు,1999 సంవత్సరంలో ఒక బ్యాచ్‌కి మాత్రమే వెల్డర్‌లకు ఈపీ గ్రేడ్‌లు ఇవ్వడం జరిగిందని 1999 నుండి ఇప్పటి వరకు ఏ వెల్డర్‌లకు ఈ పీ గ్రేడ్‌లు ఇవ్వలేదని వారు తెలిపారు. ఇప్పుడు కంపెనీలో దాదాపు 200 మంది వెల్డర్లు పనిచేస్తున్నారు. కావున ఇప్పటికైనా ఈ పీ వెల్డర్ గ్రేడ్ నోటిఫికేషన్ విడుదల చేసి,సీనియారిటీ ప్రకారం వారిని ఎంపిక చేసి,అవసరమైన వాటిని చేయాలని వారు సింగరేణి యాజమాన్యాన్ని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పోసాల శేఖర్,కె అజయ్,డి.వినోద్,ఎస్ కె హుస్సేన్,ఏ రాజు,ఎం కిరణ్,తదితరులు పాల్గొన్నారు.

### ఆగస్టు 5 వరకు ఇంటింటా

# ఇన్నోవేటర్ ఆవిష్కరణలు పంపాలి

- 9100678543 నెంబర్ కు వాట్సప్ ద్వారా వివరాలు పంపాలి
- ఇంటింటా ఇన్నోవేటర్ పోస్టర్ ను ఆవిష్కరించిన జిల్లా కలెక్టర్
- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్



పెద్దపల్లి,ఆగస్టు 02(మనం ప్రతినిధి) : ఆగస్టు 5 లోగా ఇంటింటా ఇన్నోవేటర్ కార్యక్రమంలో పాల్గొనేవారు తమ వివరాలు పంపాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ తెలిపారు.ఇంటింటా ఇన్నోవేటర్ 2023 సంవత్సరానికి సంబంధించిన పోస్టర్ ను బుధవారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని తన ఛాంబర్ లో జిల్లా కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లాలోని గ్రామీణ,పట్టణ ఔత్సాహికులు ఆవిష్కరణలలో తమ ప్రతిభను చాటుకునేందుకు రాష్ట్ర ప్రభుత్వం గత నాలుగేళ్లుగా ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఇంటింటా ఇన్నోవేషన్ కార్యక్రమం చక్కని వేదికగా నిలుస్తుందని జిల్లా కలెక్టర్ అన్నారు. రాష్ట్రంలో ఇన్నోవేషన్,సృజనాత్మకతను ప్రోత్సహించడానికి,తెలంగాణలోని మొత్తం 33 జిల్లాలు ఒకేసారి ఆయా జిల్లాల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల సందర్బంగా ఆవిష్కరణల ప్రదర్శనను నిర్వహించడం జరుగుతుందని,ఈ ప్రదర్శన జిల్లా స్థాయిలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో భాగంగా ఉంటుందని,పౌరులు,ఆవిష్కర్తల మధ్య అనుసంధానం కావాలనే లక్ష్యంగా నిర్వహిస్తున్నామని అన్నారు. పెద్దపల్లి జిల్లా నుండి 2019 సంవత్సరంలో పది,2020 సంవత్సరంలో మూడు,2021 సంవత్సరంలో ఐదు,2022లో పది ప్రదర్శనలు ఉత్తమంగా నిలిచి జిల్లా పేరును ఇనుమడింపజేశాయని కలెక్టర్ తెలిపారు. ఈ ప్రదర్శనలో పాల్గొనడానికి అన్ని రంగాల,వర్గాల ఆవిష్కరణలను ప్రోత్సహించడం జరుగుతుందని, గ్రామీణ,విద్యార్థుల,వ్యవసాయ రంగ ఆవిష్కరణలు,సూక్ష్మ,చిన్న తరహా పరిశ్రమలలో ఆవిష్కరణలు మొదలగునని అంగీకరించబడతాయని కలెక్టర్ తెలిపారు.ఆవిష్కర్తలు తమ ఆవిష్కరణకు సంబంధించిన 6 వాక్యాలు,2 నిమిషాల వీడియోను,ఆవిష్కరణ యొక్క 4 ఫోటోలు,ఆవిష్కర్తపేరు,ఫోన్ నెంబర్ ,వయసు ,ప్రస్తుత వృత్తి,గ్రామం పేరు,జిల్లా పేరు తదితర వివరాలను వెంటనే 9100678543 కి వాట్సాప్ చేయాలని కలెక్టర్ తెలిపారు. ఇన్నోవేటర్స్ నుండి దరఖాస్తులను స్వీకరించడానికి చివరి తేదీ 5 ఆగస్ట్ అని,అందుకున్న దరఖాస్తుల నుండడి మొదటి షార్ట్‌లిస్ట్ తరువాత ప్రతి జిల్లా నుంచి ఆవిష్కరణలు ప్రదర్శనకు ఎంపిక చేయబడుతాయని,మరిన్ని వివరాలకు జిల్లా సమన్వయకర్త బి.వరినందన్‌రావును 9951504622 చరవాణిలో సంప్రదించాలని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈడిఎం కవిత,జిల్లా సైన్స్ అధికారి బి.రవినందన్‌రావు,పట్టణ ప్రాంత ఇన్నోవేటర్ భగత్,ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

## హుజురాబాద్‌కు చేరుకున్న విద్యార్థి చైతన్య మహా పాదయాత్ర




హుజురాబాద్ రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్): రాష్ట్రంలో విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో చేపట్టిన విద్యార్థి చైతన్య మహా పాదయాత్ర బుధవారం హుజురాబాద్ కు చేరుకుంది. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ రాష్ట్ర గర్ల్స్ కన్వీనర్ మక్కపల్లి పూజతో పాటు యాత్ర బృందం అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. అనంతరం పూజ మాట్లాడుతూ విద్యా సంస్థలు, సంక్షేమ హాస్టళ్లలో నెలకొన్న సమస్యల పరిష్కారం కోసం జిల్లా వ్యాప్తంగా నిర్వహిస్తున్న విద్యార్థి చైతన్య మహా పాదయాత్రకు విద్యార్థుల నుంచి విశేష స్పందన విద్యార్థుల నుండి లభిస్తుందని తెలిపారు. విద్యార్థులు అనేక సమస్యలతో కొట్టుమిట్టాడుతున్న సందర్భాలు ఈ సందర్భంగా తమకు ఎదురవుతున్నాయన్నారు. సంక్షేమ హాస్టల్లో ఉన్న అమ్మాయిలు రక్తహీనతతో బాధపడుతున్నారని, బాలికల సంక్షేమ హాస్టళ్లలో కనీస వసతులు కరవై తీవ్ర ఇబ్బందుల నెదుర్కొంటున్నారన్నారు. పెరిగిన ధరలకు అనుగుణంగా మెస్, కాస్మోటిక్ చార్జీలు పెంచాలని, సంక్షేమ హాస్టల్ విద్యార్థినిలకు నెలకు వెయ్యి రూపాయల ప్యాకెట్ మనీ ఇవ్వాలని డిమాండ్ చేశారు. హుజురాబాద్ మండల కేంద్రంలో అద్దె భవనాల్లో కొనసాగుతున్న సంక్షేమ హాస్టలకు నూతన భవనాలు నిర్మించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు అరవింద్ ఉపాధ్యక్షులు అభిలాష్ , రోహిత్ వినీషా సహాయ కార్యదర్శి శ్రీజ, వినయ్ మనోజ్ జిల్లా కమిటీ నాయకులు రథం సురేష్ సందేశ్ సందీప్ శ్రీవాణి. ఓం ప్రకాష్. అక్షిత్. అరవింద్ . అరవింద్. అరుణ్. పవన్. రాకేష్. విష్ణు. వంశీ. విష్ణు. నితిన్. తదితరు నాయకులు పాల్గొన్నారు.

# కూతురే కొడుకై....

**తల్లికి దహన సంస్కారాలు చేసిన కూతురు**

**నిరుపేద వృద్ధురాలి దహన సంస్కారాలకు ఆర్థిక సహాయం**





సుల్తానాబాద్,ఆగస్టు 2 మనం న్యూస్ : సుల్తానాబాద్ మున్సిపల్ పరిధిలోని రజక నగర్ ప్రాంతానికి చెందిన నిరుపేద పద్మశాలి వృద్ధురాలి ఇప్పకాయల వెంకటమ్మ అనారోగ్యంతో మృతి చెందగా మృతురాలి దహన సంస్కారాలు కూతురే కొడుకై ఇప్పకాయల పద్మ అన్ని తానై తల్లికి దహన సంస్కారాలు నిర్వహించింది. మృతురాలు వెంకటలక్ష్మీకి మగ సంతానం ఎవరూ లేరు ఒకే కూతురు పద్మ ఉండటంతో తల్లి బాగోగులు చూసుకునేందుకు ఎవరూ లేరని నిశ్చయించుకొని పద్మ వివాహం చేసుకోకుండా తల్లి వెంట ఉండి ఆమె సంరక్షణ బాధ్యతలు చేపట్టింది. సంఘటన పట్టణంలో పలువురిని కంటతడి పెట్టారు. బుధవారం కోట్లు సంపాదించిన కొడుకులు తల్లిదండ్రులను వారి ఆస్తిని తీసుకొని పట్టించుకోకుండా వ్యవహరిస్తున్న తరుణంలో పద్మ తల్లిదండ్రుల కొరకు వారి వెంట ఉండడం పట్టణవాసులకు కలిసి వేసింది. పద్మశాలి సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి మాజీ జెడ్పీటీసీ ఆయిల రమేష్ ఆధ్వర్యంలో దహన సంస్కారాలకు ఐల రమేష్,సుల్తానాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముత్యం సునీత రమేష్,పద్మశాలి యువజన సంఘం జిల్లా అధ్యక్షుడు సీనియర్ జర్నలిస్ట్ మేర్గు యాదగిరి ఆర్థిక సహాయం అందజేశారు. నిరుపేద కుటుంబమైన పద్మశాలి కి చెందిన వారిని ఆదుకుంటామని రమేష్ తెలిపారు. దహన సంస్కారాలకు సంబంధించిన ఏర్పాట్లును చేపట్టారు. పద్మశాలి కుల సంఘం పెద్దలు అయిల్ సాంబమూర్తి,పెగడ పరుశరాములు,కొండ సత్తయ్య,కాలనీవాసులు,పలువురు పర్యవేక్షించారు.

# వరద సమయంలో ప్రాణాలు కాపాడి విశిష్ట సేవలందించారు

**- గోపాలపురం బాధితుల రక్షణలో సహకరించిన మత్స్యకారులకు అభినందన**

**- ప్రతి ఒక్కరికి 5 వేల చొప్పున 25 వేలు పారితోషికం పంపిణీ**

**- అత్యవసర,విపత్కర సమయాల్లో ఆత్మరక్షణ చర్యలపై అవగాహన కల్పించాలి**

**- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్**





పెద్దపల్లి, ఆగస్టు 02(మనం ప్రతినిధి) : వరద ఆపద సమయంలో మత్స్యకారులు విశిష్ట సేవలు అందించారని,జిల్లా ప్రాణ నష్టం జరగకుండా కృషి చేశారని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ సమీకృత జిల్లా కలెక్టరేట్ కార్యాలయంలోని తన చాంబర్‌లో మంథని మండలం గోపాల్‌పురం,మానేరు వాగు వద్ద చిక్కుకున్న 19 మంది బాధితులను రక్షించడంలో సహకరించిన మత్స్యకారులను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్ మాట్లాడుతూ వరద సమయాల్లో ఇతర విపత్కర సమయాల్లో తమను తాము రక్షించుకునే విధంగా పాఠశాల,కళాశాల విద్యార్థులకు,ప్రజలకు అవగాహన కల్పించాలని,తమ వద్ద ఉన్న నైపుణ్యతను ఇతరులకు తెలియజేయాలని కలెక్టర్ కోరారు. ఆపద సమయంలో ఎలా బయటపడాలి అనే దానిపై శిక్షణ అందించాలని,భవిష్యత్తులో ఏదైనా ప్రమాదం ఏర్పడితే ఎలా ఎదుర్కోవాలి అనే దానిపై ప్లానింగ్ చేయాలని,మరలా కలిసి జిల్లాలో రెస్క్యూ సమయంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు,ఇతర అంశాలపై చర్చిద్దామని కలెక్టర్ తెలిపారు.మంథని మండలం గోపాలపురం గ్రామం మానేరు వాగు వద్ద విశిష్ట సేవలు అందించి 19 మంది ప్రాణాలను కాపాడినందుకు కలెక్టర్ వారికి ప్రత్యేక అభినందనలు తెలిపారు.మీరు కాపాడిన ఒక్క ప్రాణం వెనక వారి కుటుంబ సభ్యుల ఆనందంతో ఉన్నాయని,మీరు చేసిన పని గొప్పదని,ఇకముందు ఇలాంటి ప్రమాదాలు జరుగకుండా జాగ్రత్తగా



ఉండేందుకు,ప్రతి ఒక్కరు అప్రమత్తంగా ఉండే విధంగా శిక్షణ ఇవ్వాలని తెలిపారు.ఆపదలో ప్రాణాలు కాపాడిన ఐదుగురు సభ్యుల కుటుంబ వివరాలు, ఆర్థిక స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. మత్స్యకార సొసైటీలలో సభ్యత్వం తీసుకోవాలని, ఆర్థికంగా బలోపేతం అయ్యేందుకు ప్రభుత్వ పరంగా సహాయం అందించుటకు దరఖాస్తు చేసుకోవాలని కలెక్టర్ సూచించారు. అనంతరం వరద బాధితుల ప్రాణాలను రక్షించడంలో సహకరించిన ఎం.శ్రీనివాస్,జునుగారి రవి,గడ్డం వెంకటేష్,జి. సందీప్‌కు మార్,ఆరువ సాయి వంశీ అనే ఐదుగురు మత్స్యకారులను జిల్లా కలెక్టర్ శాలువాలతో సత్కరించారు. ప్రతి ఒక్కరికి 5000 రూపాయల చొప్పున చెక్కులను మొత్తం 25 వేల రూపాయల పారితోషికం అందించారు.ఈ కార్యక్రమంలో డిసిపి వైభవ్ గైక్వాడ్,మంథని రెవెన్యూ డివిజన్ అధికారి వి.హనుమనాయక్, మంథని ఆర్ డిఓ కార్యాలయ పరిపాలన అధికారి తూము రవీందర్,మంథని ఇంచార్జీ తహసీల్దార్ గిరి,సంబంధిత అధికారులు,తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ దళితబంధు వర్తింపజేయాలి

**బిజెపి దళిత మోర్చా ప్రధాన కార్యదర్శి శేఖర్**



ఇల్లంతకుంట, ఆగస్టు 2 (మనం న్యూస్): అర్హులైన వారందరికీ దళిత బంధు పథకాన్ని వర్తింపజేయాలని డిమాండ్ చేస్తూ బిజెపి దళిత మోర్చా మండల ప్రధాన కార్యదర్శి మామిడి శేఖర్ డిమాండ్ చేశారు. ఈ మేరకు బిజెపి, అనుబంధ నాయకులతో కలిసి బుధవారం ఎంపిడివోకు వినతి పత్రంతో పాటు పలువురు అర్హులైన దళితులకు సంబంధించిన దళిత బంధు దరఖాస్తులను అందించారు. అనంతరం శేఖర్ మాట్లాడుతూ ఇల్లంతకుంట మండలంలోని పలు గ్రామాల్లో పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకొని కొందరికి మాత్రమే దళిత బంధు అందించారన్నారు. అర్హులైన మరికొందరికి పూర్తిస్థాయిలో దళిత బంధు అందలేదని తెలిపారు. దళితుల ఆర్థిక చేయూత కోసమే దళిత బందు పథకం అని గొప్పలు పలికిన రాష్ట్ర ప్రభుత్వం, బిఆర్ఎస్ నాయకులు కమిషన్ల కోసం లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తున్నారని గ్రహించాలన్నారు. సాక్షాత్తు ముఖ్యమంత్రి కేసీఆర్ దళిత బంధు పథకంలో ఎమ్మెల్యేల చేతివాటం గురించి మాట్లాడారని గుర్తు చేశారు. దళితులపై ప్రేమ ఉంటే అక్రమ వసూళ్లకు పాల్పడుతున్న వారి పై ప్రభుత్వం కఠినమైన చర్యలు తీసుకోవాలని అలాంటి వారికి తిరిగి ఎన్నికల్లో అవకాశం ఇవ్వకూడదని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల శాఖ అధ్యక్షులు నాగసముద్రాల సంతోష్, మండల ప్రధాన కార్యదర్శి తిప్పారపు శ్రావణ్, సీనియర్ నాయకులు మేకల మల్లేశం, దళిత మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి మామిడి హరీష్, ఓబీసీ జిల్లా ఉపాధ్యక్షుడు గజ్జల శ్రీనివాస్, కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు ఇట్టిరెడ్డి లక్ష్మారెడ్డి, కుడుముల శ్రీహరి, కోమటిరెడ్డి అనిల్, దరఖాస్తు దారులు తదితరులు పాల్గొన్నారు.



## పంపు హౌస్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే విద్యాసాగర్ రావు

మెట్ పల్లి, ఆగస్టు 2 (మనం న్యూస్ ): పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో 36 కోట్లతో నిర్మించిన మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ పంప్ హౌస్ , మోటార్లను బుధవారం ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణంతోపాటు నియోజకవర్గ లోని అన్ని గ్రామాలకు నీటి ఎద్దడి బాధలు ఈరోజుతో తీరిపోతాయన్నారు. పట్టణంలో ప్రతి ఇంటికి మిషన్ భగీరథ నీరు అందుతుందన్నారు. నేటి నుంచి వాటర్ ట్యాంకు ప్రజలకు పూర్తిస్థాయిగా అందుబాటులో ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్ పర్సన్ రణవేణి సుజాత సత్యనారాయణ, వైస్ చైర్మన్ బోయినపల్లి చంద్రశేఖర రావు, కమిషనర్ జగదీశ్వర్ గౌడ్, ఎంపీపీ మారు సాయిరెడ్డి, ౹ఉ సంపత్ కుమార్ ,అభినయ్ కౌన్సిలర్ జంగోని మానస, యామ రాజయ్య, మగ్రిపోచయ్య ,లంక గంగాధర్, బంగారు కల కిషోర్ , బుచ్చిరెడ్డి, మొరపు గంగాధర్, కో ఆప్షన్ మార్గం గంగాధర్ ,సింగిల్ విండో చైర్మన్ లింగారెడ్డి ,గంగారెడ్డి , రాజేశ్వర్గౌడ్, పూదారి సుధాకర్ గౌడ్, ఏ ఈ అరుణ్ కుమార్, మిషన్ భగీరథ ఇన్చార్జ్ నాగరాజ్ ,మహేష్ ,రాజశేఖర్ సుజన్ పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఈ నెల 11న పెద్దపల్లి జిల్లాలో ఎమ్మార్పీఎస్ సన్నాహక సభ



కాల్వశ్రీరాంపూర్,ఆగస్టు 02 మనం న్యూస్ : ఈ నెల 11 న పెద్దపల్లి జిల్లా కేంద్రంలో ఎమ్మార్పీఎస్ సన్నాహక సభకు మండలంలోని మాదిగ,మాదిగ ఉపకులాల బంధువులందరూ హాజరు కావాలని,ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ హాజరవుతారని ఆగస్టు రెండో వారంలో జరగబోవు మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కన్వీనర్ బచ్చలి రజినీకాంత్ మాదిగ,ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు మండల ఇంచార్జ్ రాసాపెల్లి రవికుమార్ మాదిగలు పిలుపునిచ్చారు. బుధవారం ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ రాసాపెల్లి రవికుమార్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసి గ్రామ కమిటీల నిర్మాణాలలో భాగంగా వారు మాట్లాడుతూ మాదిగ ఉపకులాల ప్రజలను చైతన్యం చేస్తూ ఎమ్మార్పీఎస్ నూతన గ్రామ కమిటీలను వేయడం జరుగుతుందన్నారు. ఇప్పటి వరకు నిర్మాణం జరిగిన గ్రామ కమిటీలలో కిష్టంపేట్,ఎదులపూర్,మిర్జంపేట,మల్లయ్యపల్లి,పందిల్ల,మడిపల్లిలలో పూర్తికాగా ఇంకా మిగిలిన గ్రామాలు కూడా పూర్తిస్థాయిలో నిర్మాణం చేసి యావత్తు మాదిగ జాతిని చలో హైదరాబాద్ సభను తరలించి విజయవంతం అయ్యేలా కృషి చేస్తామన్నారు. ప్రస్తుత పార్లమెంట్ సమావేశాల్లోనే వర్గీకరణ బిల్లుకు చట్టభద్దత తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వం మీద ఒత్తిడి తీసుకువచ్చే దిశగా మలిదశ ఉద్యమంలో అందరు భాగస్వాములు కావాలని కోరడం జరిగింది. ఈ సమావేశంలో ఎమ్మార్పీఎస్ మండల కో కన్వీనర్ పుల్లూరి సాగర్,ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

## పునర్నిర్మాణ ఉద్యమంలో రజక యువకులు భాగస్వామ్యం కావాలి



కరీంనగర్ కలెక్టరేట్, ఆగస్టు 2 (మనం న్యూస్): తెలంగాణ రజక సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తోన్న పునర్నిర్మాణ ఉద్యమంలో రజక యువకులు భాగస్వామ్యం కావాలనితెలంగాణ రజక సంఘం వ్యవస్థాపక అధ్యక్షులు పూసాల సంపత్ పిలుపునిచ్చారు. బుధవారం స్థానిక ప్రెస్‌భవన్‌లో జిల్లా రజక యువజన సమితి ఆధ్వర్యంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని రంగాల్లో అణచివేయబడ్డ రజకులు దొరల దోపిడీల విధానాలకు వ్యతిరేకంగా పోరాడిన అయిలమ్మ పోరాట స్ఫూర్తిని పుణికిపుచ్చుకొని ముందుకుపోవాలన్నారు. అన్ని పార్టీలు రజకుల అభివృద్ధికి పాటుపడాలని గ్రామ రజక సహకార సంఘాలకు రజక కార్పొరేషన్ ద్వారా నిధులు విడుదల చేయాలని, ఈ అసెంబ్లీ సమావేశాల్లో రజకుల అభివృద్ధికి ప్రకటన చేయాలని డిమాండ్ చేశారు. హక్కుల సాధన కోసం రజక సంఘాలన్నీ సమైక్య పోరాటాలు చేయాలని పిలుపునిచ్చారు. వచ్చే ఎన్నికల్లో అన్ని పార్టీలు రజకులకు ఐదు అసెంబ్లీ స్థానాలు కేటాయించాలని, రజక నిరుద్యోగులకు ప్రభుత్వం ప్రకటించిన లక్ష రూపాయలు వృత్తిదారులకు ఇస్తూనే రజకబంధు పథకం పెట్టి రజక నిరుద్యోగులను ఆదుకోవాలన్నారు. ఈ సందర్భంగా రజక యువజన సమితి జిల్లా కమిటీని సంపత్ ప్రకటించారు. ఇందులో అధ్యక్షులుగా మునిగంటి నవీన్, కార్యదర్శిగా పున్న మధుసుధన్ ఉపాధ్యక్షులుగా పొన్నాల గణేష్‌లను నియమించారు. ఈ సమావేశంలో సంఘం రాష్ట్ర ప్రధానకార్యదర్శి వనపర్తి శంకర్, ఆర్గనైజింగ్ సెక్రటరి పొన్నాల తిరుపతి, రాష్ట్ర కార్యదర్శి రాపాల శంకర్, గూడెపు మధు, ఎడవెల్లి రమేశ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవ హక్కుల మహా గర్జన పోస్టర్ ఆవిష్కరణ



కొత్తపల్లి, ఆగస్టు 2 (మనం న్యూస్): హైదరాబాద్‌లోని ఇందిరా పార్కు వద్ద ఈ నెల 8వ తేదీన నిర్వహించనున్న యాదవ హక్కుల మహా గర్జన సభ వాల్ పోస్టర్‌ను యాదవ హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు బండి మల్లన్న బుధవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యాదవ హక్కుల పోరాట సమితి జాతీయ అధ్యక్షుడు మేకల రాములు యాదవ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా బండి మల్లన్న యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా యాదవ సోదరులందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి మహాగర్జన సభను విజయవంతం చేసి ఐకమత్యం చాటాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు వంశీమోహన్ యాదవ్, ఉపాధ్యక్షుడు కడారి రాములు యాదవ్, కార్యదర్శి గంగుల లింగం కుమార్ యాదవ్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షుడు పాశం తిరుపతి యాదవ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి జంగా కొమురయ్య యాదవ్, నాయకులు సాయి కుమార్ యాదవ్, చంద్రశేఖర్ యాదవ్, శ్యాంకుమార్ యాదవ్, ముక్కెర కొమురయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



## నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలి


**తక్షణమే తెగిపోయిన గండ్లను పూడ్చివేయాలి**

**బిజెపి నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరామ్**



చిగురుమామిడి, ఆగస్టు 2 (మనం న్యూస్): ఇటీవల కురిసిన భారీ వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే ఆదుకోవాలని బిజెపి హుస్నాబాద్ అసెంబ్లీ నియోజకవర్గ నాయకులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి డిమాండ్ చేశారు. మండలంలోని రేకొండ గ్రామంలో వదర కాలువకు గండి పడి నష్టపోయిన పంటలను బుధవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రేకొండ గ్రామంలో వరద కాలువకు గండిపడి పెద్ద నష్టం జరిగిందని, దాదాపు 200 ఎకరాల్లో వరి పంట నష్టం జరిగిందని తెలిపారు. తక్షణమే సంబంధిత అధికారులతో సమగ్ర సర్వే నిర్వహించి పంట నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నాణ్యతలేని పనుల నిర్వహణ కారణంగానే చెరువులు, కాలువలకు గండ్లు పడి రైతులు నష్టపోయారన్నారు. తక్షణమే అధికారులు నష్ట అంచాలను వేసి యుద్ధ ప్రాతిపదికన తెగిపోయిన కుంటలు, వరద కాలువలను తక్షణమే బాగు చేయాలని, వ్యవసాయ శాఖ లోతుగా పరిశీలన చేసి పంటలు నష్టపోయిన ప్రతి రైతు నష్టపరిహార జాబితాను తయారుచేసి వెంటనే ప్రభుత్వానికి అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా నాయకులు వంగర మల్లేశం, మండల అధ్యక్షులు దుడ్డేల లక్ష్మీనారాయణ, మండల కార్యదర్శి పడాల శ్రీనివాస్, నాయకులు పెండ్యాల రాజిరెడ్డి, గంద్రపతి రామయ్య, పీరాల రవీందర్, సంఘం సంపత్, పడాల ఆదిత్య, రైతులు రావుల తిరుపతిరెడ్డి, విలాసాగర్ వెంకన్న, ఆకారపు చంద్రయ్య, బోడల కనకయ్య తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్‌లో చేరిన రజక సంఘ కార్యదర్శి



జమ్మికుంట, ఆగస్టు 2 (మనం న్యూస్): మున్సిపల్ చైర్మన్ తక్కళపల్లి రాజేశ్వర్ రావు ఆధ్వర్యంలో పట్టణ రజక సంఘం కార్యదర్శి ముప్పు రాయబోస్ బుధవారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ పాడి కౌశిక్ రెడ్డి ఆయనకు గులాబీ కండువా కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గాజుల భాస్కర్, బిఆర్ఎస్ వార్డ్ ప్రెసిడెంట్ గజంగి వీరస్వామి, సీనియర్ నాయకులు మైస మహేందర్,మహిళా ప్రెసిడెంట్ నల్ల కోమల, మోరే జాన్,గుండ్ల రమేష్, బొట్టుపల్లి ఆత్మ రావు , సుదర్శన్, హరిహసన్, రమేష్,ప్రవీణ్, పాషా, కపిల్,దిలీప్, దేవరాజ్, కుమార్, మధుకర్, ఓంప్రకష్,ప్రకాష్,కీర్తన్, భవీన్,మధుకర్, తదితరులు పాల్గొన్నారు.

## వృద్ధాశ్రమంలో పుట్టినరోజు వేడుకలు



కొత్తపల్లి, ఆగస్టు 2 (మనం న్యూస్): రాజన్న సిరిసిల్ల జిల్లా కురుమ సంఘం యువజన విభాగం జిల్లా అధ్యక్షులు జోగాపూర్ రామారావు, పల్లె ఎంపిటిసి సభ్యులు మేకల గణేష్‌ల పుట్టిన రోజు వేడుకలను స్థానిక స్పందన అనాథ వృద్ధాశ్రమంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆశ్రమంలోని అనాథ వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం రైతు సంఘం నాయకుడు చిట్కూరు శ్రీనివాస్ మాట్లాడుతూ పుట్టినరోజు సందర్భంగా అనాథ వృద్ధులకు ఆసరాగా నిలవడం సంతోషంగా ఉందన్నారు. పట్టణంలో ఉన్న నాయకులు, ప్రముఖులు పుట్టినరోజు, పెళ్లిరోజు వేడుకలను వృద్ధుల అనాథాశ్రమంలో జరుపుకొని వారికి అండగా ఉండాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద సంస్థ సభ్యులు మంచి కట్ల శ్రీనివాస్, ముద్దాల రాము, శ్రీనివాసరెడ్డి, కొత్తపల్లి పట్టణ నాయకులు, పెంటి రాజమౌళి జేరిపోతుల వాసు, ఎలకపల్లి రమేష్ , రుద్ర పరం, వేముల కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## డాక్టర్ శ్రీకాంత్ రెడ్డికి ఘన సన్మానం



హుజురాబాద్ రూరల్, ఆగస్టు 2 (మనం న్యూస్): అందరికీ అందుబాటులో ఉంటూ పేద ప్రజలకు వైద్యమందించడంలో ముందుంటున్నారని పేర్కొంటూ స్థానిక ప్రభుత్వ ఏరియా ఆస్పత్రి వైద్యులు పి.శ్రీకాంత్ రెడ్డిని ప్రజా సంఘాల నాయకులు బుధవారం ఘనంగా సన్మానించారు. ఆస్పత్రిలో జరిగిన కార్యక్రమంలో ఆయన చేస్తోన్న సేవలను కొనియాడుతూ శాలువాలు, పుష్పగుచ్ఛాలందించి సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ వైద్యం అవసరమై ప్రభుత్వ ఆసుపత్రికి వచ్చే రోగులకు సరైన చికిత్స అందించి వారిని ఆరోగ్యవంతులుగా తయారు చేస్తున్న శ్రీకాంత్ రెడ్డి సేవలు మరువలేనివన్నారు. ఉత్తమ సేవలందిస్తున్న ఆయనకు ఇటీవల ప్రభుత్వం అవార్డుతో సత్కరించిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల నాయకులు దాట్ల ప్రభాకర్, సంధ్యల వెంకన్న, వేల్పుల రత్నం, చందుపట్ల జనార్ధన్, తునికి సమ్మయ్య, తాళ్లపల్లి అమరేందర్, రామ్, రాజేశ్వర్, మేకల మల్లేష్, మురళి, రామస్వామి, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

### ఉల్లంపల్లిని కరీంనగర్ జిల్లాలోనే కొనసాగించాలని..

## మోకాళ్లపై నిలుచుని గ్రామస్తుల పూజలు

చిగురుమామిడి, ఆగస్టు 2 (మనం న్యూస్): తమ గ్రామాన్ని యధావిధిగా కరీంనగర్ జిల్లాలోనే కొనసాగించాలని కోరుతూ చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామస్తులు బుధవారం ఆంజనేయస్వామి దేవాలయంలో మోకాళ్లపై నిలుచుని పూజలు నిర్వహించారు. అనంతరం యాలాల మల్లికార్జున స్వామికి జలాభిషేకం చేశారు. అనంతరం గ్రామస్తులు మాట్లాడుతూ తమ గ్రామాన్ని కరీంనగర్ జిల్లాలోనే కొనసాగించేలా ఎమ్మెల్యే సతీష్‌కుమార్ చొరవ తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. కొంతమంది తెలిపిన తప్పుడు సమాచారాన్ని విశ్వసించకుండా, గ్రామ ప్రజల అభిప్రాయం మేరకు ఉల్లంపల్లిని చిగురుమామిడి మండలంలోనే కొనసాగించాలని కోరారు. గ్రామస్తులంతా తీర్మాణించినట్లుగా తప్పుదోవ పట్టిస్తున్నారని, అవి వారి సొంత అభిప్రాయాలు మాత్రమేనన్నారు. గ్రామస్తులందరి అభిప్రాయం మేరకు ఉల్లంపల్లిని



యధావిధిగా ఉంచాలని కోరారు.

# వరద సమయాల్లో సహాయక చర్యలకు సిద్ధంగా ఉండాలి

## కలెక్టర్ హేమంత్ సహదేవరావు

కొమురంభీం ఆసిఫాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్): ఎడతెరపి లేకుండా కురుస్తున్న వర్షాల కారణంగా జిల్లాలో ఏర్పడే వరద పరిస్థితులను ప్రజలకు అందించే అత్యవసర సేవల కోసం అధికార యంత్రాంగం ఎల్లప్పుడూ సిద్ధంగా ఉండాలని కలెక్టర్ బొర్కడే హేమంత్ సహదేవరావు తెలిపారు. బుధవారం జిల్లా కేంద్రంలోని సమీకృత కలెక్టరేట్ భవన సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్లు దీపక్ తివారి, దాసరి వేణు, జిల్లా పరిషత్ చైర్మన్ కోవ లక్ష్మి, ఆసిఫాబాద్ శాసనసభ్యులు ఆత్రం సక్కుతో కలిసి వరదలపై ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, నీటిపారుదల శాఖ అధికారులు, జెడ్పిటిసి సభ్యులు, ఎంపిపిలు, ఆదివాసి, గిరిజన గ్రామాల పెద్దలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గత నెలలో కురిసిన భారీ వర్షాల కారణంగా వచ్చిన వరదల వల్ల ఎలాంటి నష్టము వాటిల్లకుండా ముందస్తుగా తీసుకున్న రక్షణ చర్యలతో తీవ్ర ఇబ్బందులు, ప్రాణ నష్టాల నుండి కాపాడుకోగలిగామని అన్నారు. ఇకముందు భారీ వర్షాలు కురిసినప్పుడు సంభవించే వరదలపై ఆదివాసి, గిరిజన గ్రామాలు, ప్రజలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, వరద పరిస్థితులను అత్యవసరమైతేనే బయటకు రావాలని అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లాలో ఉధృతంగా ప్రవహిస్తున్న వాగులు, వంతెనల వద్ద పోలీస్, రెవెన్యూ, పంచాయతీరాజ్ శాఖల సమన్వయంతో బందోబస్తు చర్యలు తీసుకోవాలని, వరద ప్రభావిత ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తంగా ఉంచే విధంగా చర్యలు తీసుకుని ప్రాణ, ఆస్తి నష్టాలు జరగకుండా జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపారు. ప్రజల సహాయార్థం సమీకృత కలెక్టరేట్ భవనంలో కంట్రోల్ రూమ్ నం.6304686505 ఏర్పాటు చేయడం జరిగిందని, అత్యవసర సేవల నిమిత్తం ప్రజలు సంప్రదించవచ్చని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా గజ ఈతగాళ్లను సిద్ధంగా ఉంచాలని, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు, ప్రజా ప్రతినిధులు, ఎం పి పి లు, జెడ్ పి టి సి లు, సర్పంచ్లు సమన్వయంతో నివారణ చర్యలు చేపట్టాలని, మారుమూల గిరిజన గ్రామాలలో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు



జాగ్రత్తలు తీసుకోవడంతో పాటు వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి సేవలు అందించాలని తెలిపారు. గర్భిణీలను ముందుగానే ఆసుపత్రులకు తరలించాలని, వర్షాల కారణంగా ఉధృతంగా ప్రవహించే వాగులను గుర్తించి ప్రజలు, పశువులు అటువైపు వెళ్ళకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రత్యేక అధికారులు, తహసిల్దార్లు, మండల పరిషత్ అభివృద్ధి అధికారులు వరదలు వచ్చే గ్రామాలలో ప్రజలతో సమావేశం నిర్వహించి తీసుకోవలసిన జాగ్రత్తలపై అవగాహన కల్పించాలని, మారుమూల గ్రామాలలో వైద్య శిబిరాలు ఏర్పాటు చేసి వైద్య సేవలు అందించాలని తెలిపారు. భారీ వర్షాల వల్ల తెగిపోయిన వంతెనలు, దెబ్బతిన్న రహదారులను వెంటనే మరమ్మత్తులు చేపట్టి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలని, లోతట్టు ప్రాంతాలను గుర్తించి అవసరమైన ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్షాలు వచ్చే సమయంలో ముందుగానే గ్రామాలలో ప్రజలకు అవగాహన కల్పించాలని, లో లెవెల్ వంతెనల వద్దకు ప్రజలు రాకుండా జాగ్రత్తలు చేపట్టాలని, ఆదివాసి గ్రామాలలో ప్రజల సహాయార్థం ప్రజా ప్రతినిధుల సమన్వయంతో అవసరమైన చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ కోనేరు కృష్ణారావు, జెడ్ పి టి సి అరిగెల నాగేశ్వరరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ యాదవ్ రావు, తహసిల్దార్లు, మండల ప్రత్యేక అధికారులు, జిల్లా సర్ మెడి కూర్సింగ మోతిరాం, ఎంపిపిలు, జెడ్పిటిసి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# ముదిరాజ్ మహాసభ జిల్లా ప్రధాన కార్యదర్శిగా గీకురు రవీందర్

చిగురుమామిడి, ఆగస్టు 2 (మనం న్యూస్): కరీంనగర్ జిల్లా ముదిరాజ్ మహాసభ ప్రధాన కార్యదర్శిగా చిగురు మామిడి జెడ్పిటిసి సభ్యులు గీకురు రవీందర్ ను నియమిస్తున్నట్లు ఉమ్మడి జిల్లా ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు గుర్రాల మల్లేశం తెలిపారు. ఈ మేరకు బుధవారం రవీందర్‌కు నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా రవీందర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో పదవి ఇవ్వడం పట్ల హర్షం వెలిబుచ్చారు. ముదిరాజ్ మహాసభ అభ్యున్నతికి, సంఘ ప్రయోజనాల కోసం పాటుపడతానని తెలిపారు. ముదిరాజ్ మహాసభ జిల్లాస్థాయి, మండల స్థాయి నాయకులందరినీ సమన్వయపరుస్తూ సంఘ బలోపేతానికి తన వంతు కృషి చేస్తానన్నారు. తనను నియమించిన రాష్ట్ర ముదిరాజ్ మహాసభ అధ్యక్షులు, ఎమ్మెల్సీ బండ ప్రకాష్, జిల్లా అధ్యక్షులు గుర్రాల మల్లేశంలకు కృతజ్ఞతలు తెలిపారు. నియామకానికి సహకరించిన పిట్టల రవీందర్, రెడ్డవేని మధు, కొలకాని నరసయ్య ముదిరాజ్, పండుగ బాలు, పోలు లక్ష్మణ్ ముదిరాజ్, పండుగ నాగరాజు లతోపాటు ముదిరాజ్ సంఘం నాయకులందరికీ ధన్యవాదాలు తెలిపారు.

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

కావలెను

'మనం' తెలుగు దినపత్రికకు ఈ దిగువ పేర్కొన్న సర్కిల్స్ పరిధిలో విలేకరులుగా పనిచేసేందుకు ఉత్సాహవంతులు కావలెను. చక్కటి రాత, తెలుగుభాషపై పట్టు ఉండి ఆసక్తి గల వారి నుంచి దరఖాస్తులు కోరబడుతున్నవి.

కావలసిన ప్రాంతాలు :

**మంచిర్యాల జిల్లా:** మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి, నస్పూర్, హాజీపూర్, లక్షెట్టిపేట్, దండెపల్లి, జన్నారం, కోటపల్లి, వేమనపల్లి, జైపూర్, భీమారం, కన్నెపల్లి, నెన్నెల్, భీమిని, తాండూర్, కాసిపేట,

**ఆసిఫాబాద్ జిల్లా:** కాగజ్‌నగర్, సిర్పూర్(టి), కౌటాలా, చింతలమానెపల్లి, పెంచికలపేట్, బెజ్జూరు, దహేగాం, రెబ్బెన. వాంకిడి, జైనూర్, కెరమెరి, సిర్పూర్(యు), తిర్యాని.

మండలాల వారిగా రిపోర్టర్లు కావలెను. అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును.

**నిర్మల్ జిల్లా:** నిర్మల్, ముథోల్, ఖానాపూర్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

**ఆదిలాబాద్ జిల్లా:** అదిలాబాద్, బోథ్ నియోజక వర్గాలు మరియు మండలాల వారిగా

మనం
జనం కోసం... అక్షర యజ్ఞం...
తెలుగు దినపత్రిక

పూర్తి వివరాలకై సంప్రదించవలసిన ఫోన్ నం:
సెల్ : 96666 99086, 83339 98076

# రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌కు అధికారం ఖాయం



## ఎంపి అరవింద్‌ను ప్రజలే ఓడిస్తారు మాజీ మేయర్ ధర్మపురి సంజయ్

నిజామాబాద్ ప్రతినిధి, ఆగస్టు 2 (మనం న్యూస్): రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి ఖాయమని నగర మాజీ మేయర్ ధర్మపురి సంజయ్ స్పష్టం చేశారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఎక్కడ అని వ్యాఖ్యలు చేస్తోన్న ఎంపి అర్వింద్ లాంటి వారికి ప్రస్తుతం కాంగ్రెస్ గ్రాఫే సరైన సమాధానం చెబుతుందన్నారు. బుధవారం ఆయన నివాసంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో నిజామాబాద్ అర్బన్ లో జరిగిన అభివృద్ధిపై చర్చకు మీడియా సాక్షిగా తాను సిద్దమేనని, అభివృద్ధి ఎక్కడ జరిగిందో చూపాలని డిమాండ్ చేశారు. తాను భవిష్యత్తులో పోటీ చేయడం ఖాయమని, కానీ నియోజకవర్గం గురించి మాత్రం అధిష్టానమే చెబుతుందని చెప్పారు. నిజామాబాద్ కాంగ్రెస్ నాయకులతో తనకు ఎలాంటి విభేదాలు లేవని వారంతా మంచి మిత్రులేనన్నారు. తాను ఆర్మూర్ లో పోటీ చేస్తున్నట్లు జరుగుతున్నది ప్రచారం మాత్రమేనన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ కు అనుకూల పవనాలు వీస్తున్నాయని, దేశంలో మోడి ప్రభుత్వాన్ని గద్దెదింపాలని ప్రజలే యోచిస్తున్నారన్నారు.

కాంగ్రెస్ ప్రజల కోసం చేస్తున్న పనులు ఆ పార్టీకి రాబోయే రోజుల్లో పట్టం కడుతాయన్నారు. అర్బన్ కాంగ్రెస్ లో ఎలాంటి విభేదాలు లేవని త్వరలోనే కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు వెళ్లడం, ప్రజలకు మరింత చేరువయ్యేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయన్నారు. కాంగ్రెస్ హయాంలో అమలైన సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలతో పాటు కేంద్రంలోని బిజెపి, రాష్ట్రంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేపడుతోన్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు ప్రత్యేక కార్యాచరణతో ముందుకు వెళ్లనున్నట్లు సంజయ్ వెల్లడించారు.

# ఘనంగా మాజీ మంత్రి సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలు



నిజామాబాద్, ఆగస్టు 2 (మనం న్యూస్):మాజీ మంత్రి పొద్దుటూరు సుదర్శన్ రెడ్డి జన్మదిన వేడుకలను బుధవారం జిల్లా కేంద్రంలో ఘనంగా నిర్వహించా రు. ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు మానాల మోహన్ రెడ్డి ఆధ్వర్యంలో కంటేశ్వర్ లోని నీలకంఠేశ్వర స్వామి దేవాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం కాంగ్రెస్ భవన్‌లో కేక్ కట్ చేసి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పిసిసి ఉపాధ్యక్షులు తాహె ర్‌బీన్ హందన్, పిసిసి ప్రధాన కార్యదర్శి గడుగు గంగాధర్, నగర కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు కేశ వేణు, రాష్ట్ర యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు రమార్తి గోపి,జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు విక్కీ యాదవ్, జిల్లా ఎన్ ఎస్ యు ఐ అధ్యక్షులు వేణు రాజ్,రాష్ట్ర ప్రచార కమిటీ సభ్యులు జావేద్ అక్రమ్,జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అంతిరెడ్డి రాజారెడ్డి, కాంగ్రెస్ నాయకులు రత్నాకర్, జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సుధాకర్ రావు,జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సంతోష్, రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శిలు చంద్రకళ, ఉష, కార్యదర్శి విజయలక్ష్మి, నగర మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేవతి, యూత్ కాంగ్రెస్ నాయకులు రాజారెడ్డి ,జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మలైకా బేగం,ఆశాబి, సుభాష్ జాదవ్ ,సాయిలు, అష్రఫ్, నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# నిజామాబాద్

## విత్తన బంతులు వేసిన విద్యార్థులు



ఆర్మూర్, ఆగస్టు 2 (మనం న్యూస్): ఆర్మూర్ మండలం కోమన్ పల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు హరితహారం, పర్యావరణ పరిరక్షణలో భాగంగా 3వేల34 విత్తన బంతులు తయారు చేశారు. ఈ సందర్భంగా వారు తయారు చేసిన 656 నేరేడు, 357 వేప, 500 కానుగ, 1521 అల్లనేరేడు విత్తన బంతులను రోడ్ల కిరువైపుల,ఊరి బయట వేశారు. విద్యార్థుల కృషి, ఆలోచనను ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, సర్పంచ్ అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు దూలూరి నర్సయ్య, గ్రామసర్పంచ్ నీరడి రాజేశ్వర్ ,గ్రామాభివృద్ధి కమిటి అధ్యక్షులు రోహన్ గౌడ్, ఉపాధ్యాయులు ఆనంద్,శ్రీనివాస్, గడ్డి చిన్నయ్య, సాయన్న,జయశ్రీ, చిన్నయ్య, రాజేందర్ గౌడ్, గ్రామస్తులు నరేశ్, సునీల్, సురేశ్, ప్రసాద్, రమేశ్, ముత్తెన్న, విద్యార్థులు పాల్గొన్నారు.

## యాదవ సంఘ భవన నిర్మాణ పనులు ప్రారంభం



ఆర్మూర్, ఆగస్టు 2 (మనం న్యూస్ ):సుర్బీర్యాల్ గ్రామంలోని యాదవ సంఘ భవన నిర్మాణం పనులను సర్పంచ్ సట్లపల్లి సవితగణేష్ , బిఆర్ఎస్ గ్రామ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి, అశ్విన్ రెడ్డి బుధవారం భూమి పూజ చేసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ యాదవ్, విజయ్, యోగేష్ కన్నా, రామకృష్ణ, నగేష్,రవి, నవీన్ మల్కాన్న ,సాయన్న యాదవ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## సైబర్ నేరాలపై విద్యార్థులకు అవగాహన సదస్సు



భీంగల్, ఆగస్టు 2 (మనం న్యూస్): నిజామాబాద్ పోలీస్ కళాబృందం వారి ఆధ్వర్యంలో ప్రతి నెల బుధవారం నిర్వహించే సైబర్ జాగురత దివాస్‌లో భాగంగా స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై హరిబాబు మాట్లాడుతూ సైబర్ నేరగాళ్లు మాటలే పెట్టుబడి మోసమే వ్యాపారంగా మెదులుతారు కాబట్టి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలని సూచించారు. పార్ట్ టైం జాబ్స్, లోన్ ఫ్రాడ్స్, లక్కీ లాటరీ, ఓఎల్ఎక్స్ ఫ్రాడ్‌ల నుండి అప్రమత్తంగా ఉండాలన్నారు. ఆన్‌లైన్ మోసాలకు గురయిన వారు టోల్ ఫ్రీ నెంబర్ 1930 డయల్ చేసి సమస్య పోలీసుల దృష్టికి తీసుకురావాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎఎస్సై చిరంజీవులు, ఎంఈఓ స్వామి, పాఠశాల ప్రధానోపాధ్యాయులు రఘు, కళాబృందం సిబ్బంది, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.